విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 9 జనవరి 2025 పేజీలు : 6 వెల : 2.00


## మే 1 తర్వాతే కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు టీజీపీఎస్సీ




**మన వార్త** కొత్త ఏడాదిలో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు టీజీపీఎస్సీ బ్యాడ్ న్యూస్ వినిపించింది. ఇప్పట్లో కొత్త నోటిఫికేషన్లు లేవని టీజీపీఎస్సీ చెప్పకనే చెప్పింది.మే 1వ తేదీ నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31వ తేదీలోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపింది. ప్రభుత్వం ఇచ్చిన ఖాళీలపై కసరత్తు చేసి మే 1 నుంచి నోటిఫికేషన్లు ఇస్తామని పేర్కొంది. నోటిఫికేషన్లు జారీ అయ్యాక 6 నుంచి 8 నెలల లోపు ఉద్యోగాల భర్తీ చేపడుతామని స్పష్టం చేసింది.ఇక గ్రూప్ -3కి సంబంధించి ప్రాథమిక కీ విడుదల చేసింది టీజీపీఎస్సీ. జనవరి 12వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపింది. ఇక గ్రూప్ -2 ప్రాథమిక కీ కూడా మరో రెండు రోజుల్లో విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పని చేస్తున్నట్లు టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే కేటాయింపు నిష్పక్షపాతంగా జరగాలి



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే కేటాయింపు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.బుధవారం షేక్పేట్ తహశీల్దార్ కార్యాలయాన్ని మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలో సిబ్బంది హాజరు, ఇన్ వార్డ్, అవుట్ వార్డ్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తులు, ఆన్లైన్లో డాష్ బోర్డు, రిజిస్టర్లను పరిశీలించారు. ప్రజా పాలన అప్లికేషన్ లు ఆన్లైన్ లో వచ్చిన టెక్నికల్ మిస్టిక్స్ పై ఆరా తీశారు. ప్రజా పాలన ప్రభుత్వం ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని సర్వే, కేటాయింపు పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. ఇన్ వార్డు, ఔట్ వార్డు రిజిస్టర్ సరిగా నిర్వహించడం లేదని లేదని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న రికార్డులు క్లియర్ చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఖాళీగా ఉన్న భవనాన్ని అంగన్ వాడి లేదంటే ఇతర అవసరాల కోసం ఉపయోగించాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, సికింద్రాబాద్ ఆర్డీఓ సాయిరాం, తహశీల్దార్ అనితా రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో రోడ్ల పనులు స్పీడప్ చేయాలి




**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..**

రోడ్ల పనులను స్పీడ్ అప్ చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మండలంలో పర్యటించారు. కంద్రిక గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.జమలాపురంలో రూ 5.80 కోట్లతో అర్బన్ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమలాపురం గ్రామాన్ని ఇండియాలోనే ఓ ప్రసిద్ధ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలన్నారు. బుచ్చిరెడ్డిపాలెం ఇంద్రమ్మ చెరువు, జమలాపురం చెరువులను పర్యాటక అభివృద్ధి చేయాలని చెప్పారు. డీఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ డీ ఎస్ఈ హేమలత, పీఆర్ ఈఈ వెంకట్ రెడ్డి, డీపీవో ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణలోను ఆరోగ్యశ్రీ సేవలు బంద్..




**మన వార్త** ఆరోగ్య శ్రీ సేవలు అందించిన ఆసుపత్రులకు ప్రభుత్వాలు పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో ఆస్పత్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు రోజుల క్రితం ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ బిల్లులు పెరిగిపోవడంతో ఇహెచ్ఎస్ , ఒపీ సేవలను మాత్రమే బంద్ చేస్తున్నట్లు ఏపీ నెట్వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ అధ్యక్షుడు కె.విజయ్‌కుమార్ ప్రకటించారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రైవేటు ఆస్పత్రులు కూడా రేవంత్ ప్రభుత్వానికి.. అల్టిమేటం జారీ చేసినట్లు తెలుస్తుంది. సంవత్సరం కాలంగా ఆరోగ్యశ్రీ బకాయిలు రూ. 1000 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని వెంటనే విడుదల చేయాలని, లేక పోతే జనవరి 10 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేస్తామని.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రైవేటు ఆస్పత్రులు తేల్చి చెప్పినట్లు తెలుస్తుంది. కాగా దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా.. జనవరి 10 నుంచి ఆరోగ్య సేవలు నిలిచిపోతయానే వార్తలు సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారాయి.

## కార్చిచ్చులో 'లాస్' ఏంజిల్స్...

### విలాసవంతమైన ఇండ్లు అగ్నికి ఆహుతి...




అమెరికాలోని లాస్ ఏంజిల్స్ ను కార్చిచ్చు చుట్టుముట్టింది. వేలాది విల్లాలు అగ్నికి ఆహుతయ్యాయి. సంపన్న వర్గాలు అధికంగా ఉండే పాలిసాడ్స్ ప్రాంతంలో కార్చిచ్చు చెలరేగింది. దాదాపు మూడు వేల ఎకరాలకు పైగా దగ్ధమైంది. అగ్ని మాపక అధికారులు రెస్క్యూ చేసి 30 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వాహనాలు దగ్ధమయ్యాయి. విలువైన వస్తువులు కాలిపోయాయి. వీధులను పొగమంచుకమ్మేసింది. ప్రజలు రోడ్లపైకి రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రహదారులు ఇరుకుగా ఉండటంతో తప్పించుకునేందుకు పౌరులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు వంద మైళ్ల వేగంతో గాలులు వీస్తున్నాయని చెప్పారు.ఘటనపై కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ మాట్లాడుతూ.. చాలా నిర్మాణాలు కాలిపోయాయన్నారు. మరికొన్ని చోట్ల కూడా కార్చిచ్చు వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు. మరో మొత్తం 13,000 నిర్మాణాలకు కార్చిచ్చు ముప్పున్నట్లు తెలుస్తోంది. బెవర్లీ హిల్స్, హాలీవుడ్ హిల్స్, మలిబు, శాన్‌ఫెర్నాండో ప్రాంతాలకు కార్చిచ్చు వ్యాపించే ప్రమాదం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ఇక్కడి ఫైర్ అలర్ట్ లెవల్స్‌ను పెంచారు. దాదాపు 62,000 మంది ప్రజలు కొన్ని గంటలుగా విద్యుత్తు లేక ఇబ్బందిపడుతున్నారు. ఇక్కడ మంటలను ఆర్పడానికి విమానాలు, హెలికాప్టర్లు, బుల్డోజర్లను అధికారులు రప్పించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మందు ప్రియులకు షాక్: తెలంగాణలో

## కింగ్ ఫిషర్ బీర్లకు బ్రేక్




తెలంగాణ రాష్ట్రంలో మందు ప్రియులకు షాక్.. ఊహించని ఎదురుదెబ్బ.. మందు ప్రియులు.. అందులోనూ బీరు ప్రియులకు ఎంతో ఇష్టమైన కింగ్ ఫిషర్ బీర్ల సరఫరాను నిలిపివేసింది ఆ కంపెనీ.ఇక నుంచి తెలంగాణలో కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా చేయలేం అని స్పష్టం చేసింది. కింగ్ ఫిషర్ బీర్ ప్రియులకు బిగ్ షాక్ తగలనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణా బేవరేజెస్ కార్పొరేషన్?కు బీర్ల సప్లై ఆపేస్తున్నట్లుగా కింగ్ ఫిషర్ బీర్ కంపెనీ ప్రకటించినట్లుగా సమాచారం. పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు బీర్ల ధరలు కూడా పెంచాలని డిమాండ్ చేస్తూ కింగ్ ఫిషర్ కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత ఏడాది వేసవి కాలంలోనూ కింగ్ ఫిషర్ బీర్లు సరిగా సప్లై చేయకపోవడంతో మద్యం షాపుల్లో నో స్టాక్ అంటూ బోర్డులు వెలిసిన సంగతి తెలిసిందే. మరో రెండు నెలల్లో వేసవి కాలం స్టార్ట్ కానున్న వేళ కింగ్ ఫిషర్ బీర్ కంపెనీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయం బీర్ ప్రియులకు షాకింగ్ న్యూస్ అనే చెప్పవచ్చు.ఇప్పటికే హైదరాబాద్ సిటీలోని కొన్ని మద్యం షాపుల్లో కింగ్ ఫిషర్ లైట్ బీర్లు అందుబాటులో లేవు. కింగ్ ఫిషర్ బదులుగా ట్యూబర్గ్ లైట్ బీర్లను అమ్ముతున్నారు వ్యాపారులు. ప్రస్తుతం ఆయా వైన్ షాపులు, బార్లలో ఉన్న స్టాక్ కూడా ఒకటి రెండు రోజుల్లో కంప్లీట్ కానున్నట్లు తెలుస్తోంది. ఈలోపు కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా కాకపోతే మాత్రం.. తెలంగాణలో కింగ్ ఫిషర్ బీర్లకు ప్రత్యామ్నాయం చూసుకోవాల్సిందే మందుబాబులు. మరీ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్? పెండింగ్ బిల్లులను చెల్లించి కేఎఫ్ బీర్ల సరఫరా ఆగిపోకుండా చూస్తుందా..? అలాగే బీర్ రేట్లు పెంచాలన్న కంపెనీ డిమాండ్?కు ఒకే చెబుతుందా లేదా అనేది వేచి చూడాలి.

# విద్యుత్తు దీపాల పై పురపాలక సంఘం నిర్లక్ష్యం



**జహీరాబాద్ జనవరి 7 (మన వార్తా):** జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి పస్తాపూర్ లో వీధి విద్యుత్తు దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జహీరాబాద్ పట్టణం నుండి ఝరాసంగం, రాయికోడ్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాలకు వెళ్లే పురపాలసంఘం ప్రధాన రోడ్డుపై, డిడిఎస్ కార్యాలయం నుండి మస్జిద్ వరకు ఉన్న వీధిలైట్లు గత పక్షం రోజులుగా వెలగక ఆ రోడ్డుపై రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో వీధి విద్యుత్తు దీపాలు వెలగక ఎదుర్కొంటున్న సమస్యను పురపాలక సంఘం అధికారులకు, రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సమస్య పై స్పందించి వీధి విద్యుత్తు దీపాలు వెలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

# మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశం ప్రారంభం..



**వేములవాడ, జనవరి 08 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రాజన్న సన్నిధిలో జరిగే మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశం బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వస్తున్నారు. ఈ సమన్వయ సమావేశానికి ఎస్పి అఖిల్ మహాజన్,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,ఆర్డీవో రాజేశ్వర్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,ఈవో వినోద్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ రోండి రాజు, మున్సిపల్ చైర్మన్ మాధవి,మున్సిపల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బింగి మహేష్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మరియు అన్ని శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# లడ్డూ తయారీ కేంద్రం తనిఖీ చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్



**వేములవాడ, జనవరి -08 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం తనిఖీ చేశారు. మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశం అనంతరం విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారిని ఆలయ ఈవో వినోద్ రెడ్డి శాలువాలతో సన్మానించి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేయగా, అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం విప్, కలెక్టర్ తదితరులు లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. స్టోర్ రూం, లడ్డూ తయారీకి వినియోగించే పదార్థాలు, నెయ్యి, తయారీ విధానం, పరిసరాలు తనిఖీ చేశారు. రోజు ఎంత నెయ్యి వినియోగిస్తున్నారు, ఎన్ని లడ్డూలు రోజు సిద్ధం చేస్తారు? ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారో ఆరా తీశారు. లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పూర్తిగా ఆధునీకరించాలని, భక్తుల సంఖ్యకు అనుగుణంగా ప్రసాదం అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యత, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.

# కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 8 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )** అర్బన్ స్వభావం లేని సుజాతనగర్ ఏడు పంచాయతీలను కార్పొరేషన్ లో కలపొద్దు.విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వం ప్రకటించిన కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మంచికంటి భవన్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్ట పరమైన సమస్యలకు పరిష్కారం చూపకుండా కార్పొరేషన్ ప్రకటన చేయడం వలన ఉపయోగంలేదని అభిప్రాయపడ్డారు.పాల్వంచ మున్సిపాలిటీ ఏజెన్సీలో 1/70 పరిదిలో ఉందని ఎన్నికలు జరపడం లేదని చట్ట పరమైన ఈ అంశం పట్ల ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా కార్పొరేషన్ ఏర్పాటు అనేది అసంబద్ధంగా ఉందని అన్నారు.పాల్వంచ ఎజెన్సీనా కదా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.మణుగూరు భద్రాచలంలో కూడా ఇదే విధంగా ఎన్నికల ప్రక్రియ లేకుండా అధికారుల పాలనలో ఉన్నాయని తెలిపారు.ఈ గ్రామ పంచాయతీలను కార్పొరేషన్ లో కలపడం వలన ప్రజలపై పన్నుల భారం కూడా పెరిగే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు.సుజాత నగర్ ను మండలంగానే కొనసాగించాలని ఆయన సూచించారు.చట్టపరమైన సమస్యలకు పరిష్కారం చూపించే విధంగా ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించకపోవడం వలన ప్రజలలో అనేక రకాల అనుమానాలకు అవకాశం ఏర్పడుతుందని అందుకని శాస్త్రీయ పద్ధతిలో కార్పొరేషన్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సూచించారు.లేని పక్షంలో ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు,రాజకీయ నాయకుల అభివృద్ధి కోసమే కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు అవుతుందని ఆరోపించారు.కార్పొరేషన్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు సమస్యలు ఏమిటి అని చర్చించడానికి అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేయాలని అందుకు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రాజకీయ పార్టీలు ప్రజల అభిప్రాయం కూడా తీసుకుని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. అభివృద్ధికి సిపిఎం వ్యతిరేకం కాదని ఎయిర్ పోర్టు ఔటర్ రింగ్ రోడ్డు పాల్వంచ బైపాస్ రోడ్లను స్వాగతిస్తున్నామని అలాగే ఏజెన్సీ చట్టాలకు విఘాతం లేకుండా, అర్బన్ స్వభావం లేని సుజాత నగర్ మండలంలో ఏడు గ్రామ పంచాయతీలను మినహాయించి ఏర్పాటయ్యే కార్పొరేషన్ ను స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు యువజన కాంగ్రెస్ నాయకులదే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 8( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

**-యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కు అభినందనలు తెలిపిన నేతలు...**

గడిచిన పదేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ నాయకులు వెన్నెముకగా ఉండాలని భవిష్యత్తు యువజన కాంగ్రెస్ నాయకులదేనని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. ఎమ్మెల్యే పాయం, నాయకులు బ్రహ్మయ్య ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 12 వ తేదీన పెద్దమ్మ తల్లి గుడి నుండి కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ వరకు చెప్పట్టనున్న విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ తో పాటుగా గెలుపొందిన నాయకులను వారు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు బృందాలుగా ఏర్పడాలని కలసికట్టుగా ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఏలాంటి కేసులకు భయపడకుండా పార్టీకి అండగా నిలిచిన వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ఇందులో భాగంగా యువజన కాంగ్రెస్ ఉన్నటువంటి పలువురు నాయకులను వారి పనితీరుతో పాటు టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక వడిదోడుకులకు గురై కేసులు నమోదు చేయబడిన వారిని అభినందించి తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందని భరోసా కల్పించారు. త్వరలో యువజన కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం చీకటి కార్తీక్ వెంట గులాం మతిన్, కుంచం వెంకటేష్, తాటి పవన్, రామూర్తి, స్థానిక నాయకులు మరియు తదితరులు ఉన్నారు.

# గ్రామీణ యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



**-జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రుద్రంగి మండలం మనాల గ్రామంలో వాలిబాల్ టోర్నమెంట్...**

**వేములవాడ, జనవరి 08 (మన వార్త ప్రతినిధి నందు రావు):** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలసి ప్రారంభించిన, ప్రభుత్వ విప్, పోలీస్ శాఖకు యువతకు సత్సంబంధాలు మెరుగుపర్చలనే ఉద్దేశ్యంతో రుద్రంగి మండలం మానాల గ్రామంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలిబాల్ పోటీలలో క్రీడాకారులు మెరుగైన ప్రతిభ కనబరుస్తూ జిల్లా,జాతీయ స్థాయిలో రాణించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.పోలీస్ శాఖ అనగానే శాంతి భద్రతల పరిరక్షణ ఒక్కటే తప్ప ఇతరత్రా సమస్యలు దూరంగా ఉంటుందనే అనే ముద్ర నుండి సామాజిక రుగ్మతలు రూపుమముతూ ఏదైనా సమస్యలు తలెత్తుతే మేము ఉన్నాం అంటూ శాంతి భద్రతలను సమర్ధవంతగా నిర్వహిస్తూనే ప్రజలకు,యువతకు పోలీస్ సేవలు మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో జిల్లాలో విన్నూత కార్యక్రమాలు చేపడుతూ జిల్లా ప్రజలకు భరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలోని జిల్లా పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ ప్రాంతా యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని, ఏఆటలోనైనా గెలుపు,ఓటమి అనేది సహజం కాని చివరి వరకు పోరాడాలి అన్నారు.ప్రతి ఒక్కరిలో టీమ్ స్పిరిట్ ఉండలని అపుడే విజయం మన చెంతకి చేరితుందని అని అన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా నైపున్యాభివృద్ధి చేసుకొని చదువు ,క్రీడలపై దృష్టి సారించాలన్నారు.ఎస్పీ మాట్లాడుతూ.జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతంలో ఉన్న మానాల గ్రామాన్ని తరచు సందర్శించడం జరుగుతుందని, ఇటీవల కాలంలో మానాల చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలకు ఉచిత వైద్యా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని,అంతే కాక యువతకు పోలీస్ సేవలు చేరువ చేయాలని, యువత చెడు వ్యాసనాల వైపు దారి మల్లకుండా యువతకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ, స్పోర్ట్స్ మీట్ వంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. యువత గంజాయి వంటి మాధకద్రవ్యాల దూరంగా ఉండాలన్నారు. మానాల గ్రామంలో ఏర్పటు చేసిన మండల స్థాయి వాలిబాల్ పోటీలలో 13 జట్లు పాల్గొననున్నాయి అని వీరికి పోటీల అనంతరం గెలుపొందిన జట్లకు బహమతులు అందజేయాడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ .చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు అశోక్,అంజయ్య, క్రీడాకారులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వరైతాంగ వ్యతిరేక చట్టాలపై ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జగత్ సింగ్ ధల్లై వాల్లే కి సంఘీభావం తెలుపుదాం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 8( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )** నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతాంగ వ్యతిరేక చట్టాలపై గత 43 రోజులుగా ఢిల్లీ లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా ( ఎస్ కే ఏం ) జాతీయ నాయకుడు జగత్ సింగ్ ధల్లై వల్లె సంఘీభావం తెలుపుతూ నిరసన కార్యక్రమాలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే ఉమర్ అధ్యక్షత వహించగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో కనీసం మద్దతు ధరకు చట్టబద్ధ హక్కు కల్పించాలని కోరుతూ రైతాంగ నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీ కేంద్రంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తే ఆనాడు నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులను చర్చలకు పిలిచి రాతపూర్వకంగా హామీ ఇచ్చి తిరిగి మళ్ళీ అధికారంలోకి వచ్చినంక ఇదే సంయుక్త కిసాన్ మోర్చా సంఘ నాయకులని,రైతులని మోసం చేసిందని హామీలను నెరవేర్చలేదని వారన్నారు.గతంలో సమ్మె చేసినప్పుడు అనేక నిర్బంధాలను ప్రయోగించిన రైతులు నల్ల చట్టాలు వ్యతిరేకంగా పోరాడి తిప్పి కొట్టిన చరిత్ర ఉందని అన్నారు కానీ నేడు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి అదే రైతాంగ చట్టాలను అమలు చేయడం.ఈ ప్రభుత్వాలు లేవు రైతులకు మద్దతుగా నిరాహార దీక్ష చేస్తున్న జగత్ సింగ్ కు సంఘీభావంగా నిలబడదాం రోజు రోజుకి ఆయన ఆరోగ్యం క్షీనిస్తుంది ప్రభుత్వం చర్చలు జరిపే పరిస్థితి లేదు కోర్టు కూడా ఆయన ఆరోగ్యం క్షీణిస్తుందని హాస్పిటల్కు తరలించి డాక్టర్స్ తో వైద్యం చేయించాలని చెబుతుంది తప్పితే వారి సమస్యలు ఏంటో పరిగణలోకి తీసుకొని పరిష్కరించండి అని మాత్రం చెర్పివ్వడం లేదు కావున సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు పరిచే విధంగా చేయాలని వారు అన్నారు.ఈ దేశంలో ప్రవేటిపరం అవుతున్న వ్యవసాయాన్ని కాపాడుకుందాం.అనంతరం నరేంద్ర మోడీ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ సహాయ కార్యదర్శి కుంజ కృష్ణ, జిల్లా నాయకులు పూణెం రంగయ్య,ఎట్టి నరసింహారావు, భూక్యా హర్జ్యా,కల్తి వెంకటేశ్వర్లు,భూక్యా సంతు, మాలు,వల్లజుల రమేష్,సవాల్ల ఆదినారాయణ, వరకూటి వెంకట్రావు,వీరన్న,నరసింహారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా ను అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవు




**జహీరాబాద్, జనవరి 8 (మన వార్తా):** నిషేధిత చైనా మాంజా ను అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ హెచ్చరించారు. ఎక్కువ విక్రయం జరుగుతుందని గాలి పటాల వ్యాపారులు చైనా మాంజా వ్యాపారం కొనసాగిస్తున్నారని, కానీ అట్టి మాంజా తో తీవ్ర ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్టు 1986 సేక్షన్ 5 ప్రకారం తెలంగాణ ప్రభుత్వం చైనా మాంజా ను నిషేధించడం జరిగిందని తెలిపారు. చైనా మాంజా ను అమ్మిన నేరం కిందా 5 సంవత్సరముల జైలు, లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వైల్డ్ లైఫ్ ప్రోటెక్షన్ యాక్టు 1972, సెక్షన్ 51 ప్రకారం 7 సంవత్సరముల జైలు, 10 లక్షల రూపాయల వరకు జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయన్నారు. కావున వ్యాపారులు, ప్రజలు చైనా మాంజా క్రయ విక్రయాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## వార్త శక్తి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్



**వేములవాడ జనవరి 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి చేతుల మీదుగా వార్త శక్తి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది.

## అంబేద్కర్ గార్డెన్ లో ప్రమాదకరంగా ఉన్న కరెంట్ స్తంభాన్ని తొలగించాలి

**–వేములవాడ అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ...**



**వేములవాడ జనవరి 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ గార్డెన్ లో ప్రమాదకరంగా ఉన్న కరెంటు స్తంభాన్ని మరొక చోటుకు తొలగించాలని వేములవాడ టౌన్ సెస్ ఏఈకి వినతి పత్రం ఇచ్చిన విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణలో భాగంగా చేస్తున్న గార్డెన్ మధ్యలో ప్రమాదకరమైన కరెంట్ స్తంభం ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందువలన ఆ స్తంభాన్ని మరొక్క చోటుకు తొలగించి అంబేద్కర్ విగ్రహ చౌరస్తా అభివృద్ధికి సహకరించగలరని జేఏసీ సభ్యులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, మూలే కిషోర్, గుడిసె మనోజ్ కుమార్, చెర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యం ఈ యాఫ్ డివిజన్ అధ్యక్షులుగా ఇంజమూరి భాస్కర్ నియామకం




**జనవరి 8 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కల్వకుర్తి డివిజన్ కమిటీ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన ఇంజమూరి భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవన్ లో జరిగిన సమావేశంలో జిల్లా కన్వీనర్ దేవరపాక ప్రభాకర్ నూతన డివిజన్ కమిటీని ప్రకటించారు ప్రధాన కార్యదర్శిగా పాలాది రావేశ్వరయ్య వర్కింగ్ ప్రెసిడెంట్గా యాదగిరి కోశాధికారిగా ఈ జంగయ్య లనుఏకగ్రీవంగాఎన్నుకున్నారు. వారితోపాటు మరో 20 మందితో నూతన మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఇంజమూరి భాస్కర్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మాదిగలు సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో అన్యాయానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.. మాన్యులు మందకృష్ణ మాదిగ పోరాటం వల్లే ఏబిసిడి వర్గీకరణ కు సుప్రీంకోర్టు సానుకూలంగాతీర్పునిచ్చిందని సందర్భంగా గుర్తు చేశారు. ఈనెల 11న ఉస్మానియా ఆర్ట్సకళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం నేతృత్వంలో ఎ వి ఎఫ్ సదస్సు నిర్వహించనున్నట్లు అందుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



**ఇల్లంతకుంట జనవరి: 08 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ డాక్టర్ జగన్ మోహన్ రావు రూ. 21,118రూపాయల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గుడి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రోజు గోపాల్ చారి, బిల్ల రఘు, కట్ట ఎల్లారెడ్డి, మంద చక్రధర్ రెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంపై దాడి హేయమైన చర్య..



**ఇల్లంతకుంట జనవరి: 08 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని తీవ్రంగా నిరసిస్తూ ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. రాష్ట్ర పార్టీ కార్యాలయం పై దాడి హేయమైన చర్య అని అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నాగ సముద్రాల సంతోష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ సంస్కృతినే ఇప్పుడు కాంగ్రెస్ అవలంబిస్తోందని మండిపడ్డారు. ప్రజా స్వామ్యంలో దాడులు చేయడం పద్ధతి కాదన్నారు, ఇలాగే నియంత పోకడను అనుసరిస్తే దాడికి ప్రతి దాడికి కూడా సిద్ధమని హెచ్చరించారు. బీజేపీ పార్టీ కార్యాలయం పై యూత్ కాంగ్రెస్ దాడిని ఒక పిరికిపందా చర్యగా పేర్కొన్నారు. దాడి సమయంలో కాంగ్రెస్ నాయకులను బీజేపీ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేయగా విధి గుండాలగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయం పైకి రాళ్లు రువ్వి కార్యకర్తను తీవ్రంగా గాయం పరిచారన్నారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసి నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రయత్నం చేసిన వారిపై పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కవ్వింపు చర్యలకు బిజేపి పార్టీ భయపడదని బీజేపీ తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులు రోడ్డు మీద తిరగలేరని హెచ్చరించారు. బీజేపీ కార్యాలయం పై దాడి నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించి వెంటనే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మానకొండూర్ నియోజకవర్గ కో కన్వీనర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పరాపు శ్రవణ్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, యువ మోర్చా అధ్యక్షుడు వజ్జపెల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు చిమ్మనగొట్టు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మ్యాకాల మల్లేశం, వర్ధన్, డిక్కీ పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం




**–స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం...**

**–స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్...**

**ములుగు జనవరి 8 మనవార్త**

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి. వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పిఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టి జి రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 10 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా 140 ఎకరాలను గుర్తించి నివేదికలు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని, మెరుగైన సౌకర్యాలను కల్పించాలి



**–బీసీ సాధికారిక సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్.....**

**వేములవాడ జనవరి 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురైన విద్యార్థుల సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉ మ్మడి జిల్లా బీసీ సాధికార సంఘం కన్వీనర్ పోలస నరేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల కళాశాలలో రాత్రి 31 మంది విద్యార్థులు కలుషిత ఆహారం తీసుకొని ఒక్కసారిగా కడుపునొప్పి, వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురికావడం చాల బాధాకరమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ అన్నారు. గురుకుల కళాశాలలో సోమవారం రాత్రి కలుషిత ఆహారం తీసుకొని అస్వస్థతకు గురైన సంఘటనలు మరొకసారి పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను పత్రిక ప్రకటన ద్వార పోలాస నరేందర్ కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలో శుభ్రత విషయంలో, నాణ్యత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే విద్యార్థులకు మరింత మెరుగైన ఆహారాన్ని అందించాలని సంబంధిత అధికారులను నరేందర్ కోరారు.

## గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు..



**జమ్మికుంట, జనవరి 08( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ అసెంబ్లీ పరిధిలోని నాలుగు మండలాల కు కేంద్ర ప్రభుత్వ నిధులను మంజూరు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు బీ జె పి నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిధుల నుండి కరీంనగర్ పార్లమెంటు అన్ని మండ కేంద్రాలకు తో పాటు హుజురాబాద్ నియోజకవర్గం లోని నాలుగు మండలాలలో సుమారు 2 కోట్ల 76 లక్షల నిధులు కేటాయించడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జమ్మికుంట మండలంలోని 10 గ్రామాలలో, రోడ్లు డ్రైనేజీల పని నిమిత్తం సుమారు 41 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం పట్ల ప్రజలు బిజెపి నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అతి త్వరలో పెండింగ్ పనుల జాబితా తయారుచేసి మరిన్ని నిధులు మంజూరు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ తెలిపారు.

## తెప్పోత్సవం మరియు వైకుంఠ ద్వార దర్శన మహొత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు భాధ్యతగా విధులు నిర్వర్తించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 8 ( మన వార్తా ప్రతినిధి జక్కుల నంపత్ కుమార్ )**
సెక్టార్ల వారీగా కేటాయించిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్. ఈ నెల 9,10వ తారీఖులలో జరగనున్న తెప్పోత్సవం మరియు వైకుంఠ ద్వారదర్శన ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. ఈ రోజు భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయం నందు గల కాన్ఫరెన్స్ హాలులో సెక్టార్ల వారీగా కేటాయించబడిన అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేయడం జరిగింది. అత్యంత వైభవంగా జరగనున్న తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శన ప్రదేశాలలో విధులు నిర్వర్తించే అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. 1300 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు మరియు ట్రాఫిక్ రెగ్యులేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రెండు రోజుల పాటు భద్రాచలం పట్టణంలో జరిగే ఉత్సవాలకు పోలీసు వారు సందర్భానుసారంగా విధించే ఆంక్షలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## రెండు రోజుల్లో 703 సర్వే నెంబర్ ప్రభుత్వ పరంపోగు భూమి సర్వే పూర్తి చేస్తాం



**-మండల సర్వేయర్ రాజేంద్రప్రసాద్...**

**శంకరపట్నం:-జనవరి08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** గత కొన్ని రోజులుగా మొలంగూర్ గ్రామ శివారులో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీలకు సంబంధించిన ప్రభుత్వ పరంపోగు భూమిని కొందరు భూస్వాములు ఆక్రమణ చేశారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మోరె గణేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి అనేక పోరాటాలు.. నిరసనలు.. నిరాహార దీక్షలు.. అరెస్టులు.. ఇలా ఉద్యమాలు చేస్తుంటే స్పందించిన జిల్లా పాలనాధికారి వీలైనంత త్వరగా పూర్తి సర్వే రిపోర్ట్ ఇవ్వమని ఆర్డీఓ,ఎంఆర్ఓ లను ఆదేశించడంతో బుధవారం సర్వే నిర్వహించి,హద్దులు గుర్తించడం జరిగింది.రికార్డు తయారు చేసి రెండు రోజుల్లో పూర్తి నివేదిక ఇస్తానని సర్వేయర్ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నాడు. మోరే గణేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి భూమిలేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాననడం అందరికీ తెలిసిందేనని మిగులు భూమిని నిరుపేద ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు ఇళ్ల స్థలంగా ఇవ్వడానికి వీలు పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాజుల శ్యామ్, దాసారపు శివ స్వామి,మోరే గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించలి



**-ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ,ఎన్...**

**ములుగు జనవరి 8 మనవార్త** బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో రవాణా శాఖ ఆద్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎన్. ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1 జనవరి 2025 నుండి 31 జనవరి 2025 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మాసోత్సవం నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాటమని ఆయన స్పష్టం చేశారు.ఈ భద్రాతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, పాఠశాలలు,కళాశాలల్లో చిత్రలేఖన,వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణా పై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములుగా మారాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా సమాజానికి మేలు చేసిన వాళ్ళం అవుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి డి. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, డి పి ఆర్ ఓ ఎం.డి. రఫిక్, ఎం వి ఐ వినోద్ రెడ్డి, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

## పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ ఆధ్వర్యంలో మైనంపల్లి జన్మదిన వేడుకలు



**గజ్వేల్ జనవరి 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)**గజ్వేల్ నియోజకవర్గం లోని జాలిగామ గ్రామంలో బండారు శ్రీకాంత్ రావు గారి ఆధ్వర్యంలో పీసీసీ రాష్ట్ర నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే ప్రియతమ నేత మైనంపల్లి హనుమంతరావు గారి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది గజ్వేల్ నియోజకవర్గం కాలకల్ గ్రామం నుండి జాలిగామ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గారి స్వగ్రామమైన జాలిగాములో అట్టహాసంగా వేడుకలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపాల్ రావు గారు గజ్వేల్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి గారు సర్పంచుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ చిటుకుల మహిపాల్ రెడ్డి సీనియర్ నాయకులు కావేరి వెంకటరెడ్డి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి పిసిసి మైనారిటీ కార్యదర్శి ఇగ్బాల్ ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా ములుగు మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర్ భాను ప్రకాష్ రావు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ జగదేవపూర్ సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి బంగారు రెడ్డి నర్సింలు సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి మన్నె కృపానందం ప్రధాన కార్యదర్శి బునారి రాజు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ బాబా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సమీర్ మండల ఉపాధ్యక్షులు బాలయ్య గారి రాజు మహేశ్వర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఉప్పల ప్రవీణ్ మామిడి కృష్ణ కాయిత రాజు జానీ తిరుపతి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరాటేలో లక్షెట్టిపేట విద్యార్థుల ప్రతిభ



**లక్షెటిపేట జనవరి 8( మన వార్త రిపోర్టర్ మధు చారి)** మారుతున్న సామాజిక పరిస్థితుల్లో నూతన జనరేషన్ కు మార్షల్ ఆర్ట్స్ ఎంతైనా అవసరమని, కరాటే పోటీల్లో లక్షెట్టిపేట విద్యార్థులు వివిధ బెల్టులు సాధించడం చాలా అభినందనీయమని డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం పట్టణంలోని గురు నానక్ ఫంక్షన్ హాల్లో వివిధ విభాగాల్లో బెల్టులు సాధించిన విద్యార్థులను అయన అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. నేటి పరిస్థితుల్లో అమ్మాయిలు ఉద్యోగం లేదా వివిధ పనుల రీత్యా ఒంటరిగా వేరే ఊళ్ళల్లో ఉండి పనిచేయాల్సి వస్తుందని, అందుకే అమ్మాయిలకు పోకిరీల నుండి మార్షల్ ఆర్ట్స్ మాత్రమే రక్షణగా ఉండి, కాపాడుతుందన్నారు. అనంతరం వివిధ భాగాల్లో మెడల్స్ వచ్చిన విద్యార్థులను అయన అభినందించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం ఎస్ ఆర్ ఆర్ గార్డెన్ లో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫు అకాడమీ నిర్వహించిన బెల్టు పోటీలలో మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట కు చెందిన పి. జ్ఞాన్ దీప్, పి. వీరేంద్రి, డి. మేఘన, ఎస్. నిఖిల్, బి. వరుణ్ సాయి ఎల్లో బెల్ట్ లు సాధించారు. డి. రిత్విక్ కుమార్, పి. ఐషిక, పి. రుద్రతేజ్. ఆరంజ్ బెల్టులు సాధించారు. జి. అనిరుద్, బి. అశ్విత్, పి. ఆశ్రిత్, ఎం డి. అనస్ గ్రీన్ బెల్టులు సాధించారు. కె. సంతోష్ కుమార్, కె. మాన్విత్, ఎ. వినీలియా శ్రీ, ఎ. సిరిలియశ్రీ, డి. రాజ్ కుమార్, డి. శివకుమార్, జి. మణిదీప్, డి. రిషిత్ వర్మ బ్లూ బెల్టులు సాధించారు. పోతపల్లి గ్రామానికి చెందిన ఎర్ర వేణి. హర్షవర్ధన్ బ్లాక్ బెల్ట్ సాధించాడు. కోచ్ మాస్టర్ రాజమల్లు వారిని అభినందించారు.

## ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని సైకిల్ యాత్ర




**-స్వాగతం పలికిన మండల ఉద్యమకారుల ఫోరం నాయకులు...**

**శంకరపట్నం:-జనవరి08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**తెలంగాణ ఉద్యమకారుల హామీలను త్వరగా నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష తీసుకొని సైకిల్ యాత్ర చేపట్టిన ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రచార కార్యదర్శి కుడిది శ్రీనివాస్ మండలంలోని కొత్తగట్టు శ్రీ మత్స్య గిరింద్ర స్వామిని దర్శించుకోవడంలో భాగంగా బుధవారం రోజున మండల కేంద్రానికి చేరుకోవడంతో మండల ఉద్యమకారుల ఫోరం ఆయనకు ఘన స్వాగతం పలికి ఆయనను శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు దేవునూరి అంకుష్ మాట్లాడుతూ,,నాడు తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎందరో ఉద్యమకారులు తమ సర్వస్వం కోల్పోయి స్వరాష్ట్ర సాధన వరకు అనేక త్యాగాలు చేసినారు కానీ,స్వరాష్ట్ర సాధన అనంతరం ఉద్యమకారులను గత పాలకులు పట్టించుకోకపోవడంతో ఉద్యమకారుల మనుగడ ప్రశ్నార్ధకమైందన్నారు.ఆ సమయంలో ఉద్యమకారుల ఫోరం ఏర్పాటు జరిగి గత ఆరు సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలలో ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇళ్ల స్థలాలను కేటాయిస్తానని తమ మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగినది. కావున ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా రాసమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి మాల దీక్ష స్వీకరణ 41 రోజులపాటు 41 దేవస్థానాలలో మొక్కులు చెల్లించుకుంటూ వినతులు అందజేస్తామని, ఉద్యమకారుల హామీలు నెరవేరే దాకా తమ సైకిల్ యాత్ర కొనసాగుతుందని కూడా తెలుపుతూ, రేవంత్ రెడ్డి సర్కార్ వీలైనంత త్వరగా ఉద్యమకారుల హామీలను అమలు చేయాలని కోరుతూ, అనంతరం శ్రీ మత్స్య గిరింద్ర స్వామిని దర్శించుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధి రాసమల్ల శ్రీనివాస్,సీనియర్ ఉద్యమకారులు చెరుకు వెంకటేశం,అల్వాల గోపి,మేకల కుమార్, తిరుపతి,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పీహెచ్సీలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...**

**హనుమకొండ జిల్లా జనవరి08(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**:హనుమకొండ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులతో ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని పీహెచ్సీ ల వారిగా సమీక్షించడం జరిగింది. అలాగే ఎవరైతే తమ యొక్క లక్ష్యాన్ని పూర్తిగా అందుకోలేదో వారు మార్చి వరకు వరకు 100% లక్ష్యాన్ని సాధించాలన్నారు. ముఖ్యంగా ప్రతి పీహెచ్సీలో నెలకు ఒక సాధారణ ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని , 24/7 ఆరోగ్య కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేయాలని సాధారణ ప్రసవాలు రెగ్యులర్గా నిర్వహించాలన్నారు. ఈ నెలలో ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్న ప్రసవాలను రెండు శాతం అదనంగా జరిగేలా కృషి చేయాలన్నారు. సి సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను ప్రోత్సహించేలా క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగించాలన్నారు. అసంక్రమిత వ్యాధుల రిస్క్రినింగ్ మార్చి వరకు 100% పూర్తి చేయాలని అలాగే వారికి ఫాలోఅప్ సేవలు కూడా 100% అందించాలన్నారు. టిబి కేసులను గుర్తించేందుకు పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని ,సరియైన చికిత్స అందించాలని, చికిత్స తీసుకుంటున్న వారికి 100% ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. ఈ ఔషధీ పోర్టల్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని పిఏసీలలో మందుల కొరత లేకుండా చూడాలని అలాగే గుర్తించినటువంటి ఆసుపత్రులను జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, వైద్యాధికారులు సిబ్బంది తమ పరిధిలోని పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ స్కూల్స్ ను రెగ్యులర్గా సందర్శించాలనరు.దీనికి సంబంధించిన కంప్లైంట్ బాక్స్ మరియు మెయిల్ ఐడిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.అలాగే ప్రత్యేకంగా ఒక మెయిల్ ఐడిని రూపొందించడం జరిగిందన్నారు. అలాగే 104,181,1098,100 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కె విజయకుమార్ పిఓడిటిటి డాక్టర్ కే. లలితాదేవి డిటిసి ఓ డాక్టర్ హిమబిందు ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇత్యధార అహ్మద్, డాక్టర్ నాగరాజు, డెమో వి అశోక్ రెడ్డి , గణాంక అధికారి ప్రసన్నకుమార్, పాల్గొన్నారు

## వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస పూజలు..



**-దీపోత్సవం, లక్ష తులసి అర్చన...**

**జమ్మికుంట, జనవరి 08( మన వార్త ప్రతినిధి):** ధనుర్మాస మహోత్సవంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుదవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పద్మావతి, గోదా సామెత వెంకటేశ్వర స్వామి వారికి ఉదయం దీపోత్సవం,లక్ష తులసి అర్చన అర్చకుల మంత్రోచ్చారణ తో భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.ధనుర్మాస ఉత్సవాలలో 26 వ రోజు స్వామివారికి దీపోత్సవం నిర్వహిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు.దీపోత్సవం అనగా మంగళం అని,ఆశీర్వాదం ఇవ్వడం అని చెప్పారు.సంవత్సర కాలంలో భక్తుల మొక్కులు సేకరిస్తూ, కోరికలు తీరుస్తూ భక్తులకు ఆశీర్వచనాలు స్వామివారు చేస్తారని తెలిపారు. ఒక ఈ ధనుర్మాసంలో దీపోత్సవం,మంగళం ద్వారా భక్తుల చేత స్వామివారు ఆశీర్వాదాలు పొందుతారని వివరించారు.10 తేది శుక్రవారం వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుని తరించాలని కోరారు.

## జాతీయ రోడ్డు భద్రత మహోత్సవములు సింగరేణి కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 8 ( ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ కార్మికులకు కొత్తగూడెం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు.భాగంగా ఈరోజు కొత్తగూడెం సెంట్రల్ వర్క్ షాప్ లో పనిచేస్తున్న కార్మికులకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కొత్తగూడెం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో వాహనాలు అధికంగా పెరగడంతో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యల వలన ప్రయాణికుల భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు అందించారు. మీరు వాహనాలు డ్రైవింగ్ చేసేటప్పుడు సంయమనం పాటించాలని, సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, నిర్దేశిత వేగాన్ని మించి మీ వాహనాలను నడపవద్దన్నారు. ఇతర వాహనా లకు ఇబ్బంది కలిగేలా వాహనాలను పార్కింగ్ చేయవద్దన్నారు. వాహనాలను ఓవర్ టేక్ చేస్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితంగా ప్రయాణికుల ను గమ్యస్థానాలకు చేర్చాలని, ట్రాఫిక్స్ సిగ్నల్స్ పాటించాలన్నారు.ఈ కార్యక్రమానికి. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సై విజయ తోపాటు, సింగరేణి అధికారులు, కార్మికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీడీఏలో పేసా మొబిలైజర్ లతో సమావేశం



**ఏటూరునాగారం 8 మనవార్త**
ఐటిడిఎ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ఆదేశానుసారం డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ ఏటూరునాగారం ఆధ్వర్యంలో పీఎం కుసుం పథకం పై రైతులకు అవగాహన కల్పించాలని బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరం నందు పేసా మొబిలైజర్ లకి సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. దీనిలో భాగంగా సమావేశంలో 4 ఎకరాలు కలిగి ఆర్ఓ ఎఫ్ఆర్ పట్టా లేదా రెవెన్యూ పట్టా కలిగి, సబ్ స్టేషన్ కి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న భూములను 25 సంవత్సరాలకు లీజుకు తీసుకొని లీజుకు తీసుకున్నటువంటి భూమి ఎకరానికి సంవత్సరమునకు గాను 12500 రూపాయలు చెల్లించటం జరుగును అని తెలియజేసినారు.ఆ యొక్క భూమిలో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పటం జరుగుతుందని సూచించడం జరిగింది.ఈ విధంగా నెలకొల్పిన సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించడం జరుగుతుంది.ఈ పథకం కు ఆసక్తి కలిగిన ఆర్ఓఎఫ్ఆర్ లేదా రెవెన్యూ పట్టా కలిగినటువంటి రైతులు మరిన్ని వివరాల కోసం ఐటీడీఏ ఎటునాగారం కార్యాలయం నందు సంప్రదించగలరని తెలియజేసినారు.ఈ యొక్క కార్యక్రమంలో పోచం డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ ఏటూరు నాగారం,రాజ్ కుమార్ ఏవో ఐటీడీఏ ఏటూరునాగారం, క్షేత్రయ్య ఏటిడిఓ భూపాలపల్లి, జగదీశ్వర్ తహసీల్దార్ ఏటూరునాగారం,సురేష్ బాబు ఎస్ఓ ,ఐటీడీఏ ఏటూరు నాగారం,అనిల్ డిప్యూటీ తాసిల్దార్, కొమరం ప్రభాకర్ పైసా జిల్లా కోఆర్డినేటర్,అశోక్ ఏ ఈ విద్యుత్ శాఖ, ములుగు, మహబూబాబాద్ జిల్లాల పెస మొబిలైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## క్వింటాల్ పత్తి రూ. 7250..

**జమ్మికుంట, జనవరి 08( మన వార్త):**
జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్ లో క్వింటాల్ పత్తి ధర రూ .7250 పలికింది.మార్కెట్ యార్డుకు 18 వాహనాలలో 167 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకొని రాగా గరిష్ట ధర రూ.7250, కనిష్ట ధర రూ .6900 పలికింది. గన్ని సంచులలో 09 మంది రైతుకు 14 క్వింటాల పత్తిని అమ్మకానికి తీసుకొని రాగా గరిష్ఠ ధర రూ.6600, కనిష్ఠ ధర రూ. 6200 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. క్రయ విక్రయాలను మార్కెట్ కార్యదర్శి మల్లేశం పర్యవేక్షించారు. తేమ లేకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**గంభీరావుపేట జనవరి 8 మన వార్త ప్రతినిధి**
పునర్నిర్మాణ మండల అడక్ కమిటీ అధ్యక్షులుగా బర్కుటం తిరుపతి రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మంగళవారం రోజున జరిగిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ గుర్తుతెలియని దుండగులు చింపి వేయడం జరిగింది ఇట్టి సంఘటనపై గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు బుధవారం రోజున మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉప కులాల వర్గీకరణ ఏబిసిడి అంశం సుప్రీంకోర్టు తీర్పు అమల్లో భాగంగా రానున్న 07 ఫిబ్రవరి 2025 రోజున హైదరాబాద్ లో జరగనున్న వేయి గొంతులు లక్ష డబ్బులు కార్యక్రమం విజయవంతం చేయు ప్రయత్నంలో బుధవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలో మాదిగ మాదిగ ఉపకులాల అభ్యున్నతి కొరకు ఎమ్మార్పీఎస్ పునర్నిర్మాణ కమిటీ నిమిత్తం మండల కేంద్రంలో హడక్ కమిటీ ( తాత్కాలిక కమిటీ) ఏర్పాటు చేశారు మండల కన్వీనర్ గా బర్కుటం తిరుపతికో కన్వీనర్ మిద్ద సత్యనారాయణ ఇరిగి సందీప్ పంగ బాలరాజు జోగు జగన్ నరేష్ గద్దల గణేష్ గుండెల్లి కళ్యాణ్ చింతల సంజవు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### సీతారామచంద్ర వేణుగోపాలస్వామి గోదాదేవి మాత,ధనుర్మాస

## సర్వజనహిత శోభాయాత్ర

**హుజూర్ నగర్ జనవరి 08 మన వార్త**
హుజూర్ నగర్ పట్టణంలో వేంచేసి ఉన్న కాకతీయుల కాలం నాటి శ్రీ సీతారామచంద్ర వేణుగోపాలస్వామి గోదాదేవి మాత,ధనుర్మాస కార్యక్రమాల్లో భాగంగా బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు సర్వజనహిత శోభాయాత్ర వాహన సేవ కార్యక్రమం,ఆరంభించి నగర సంకీర్తన తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేసారు.ఆల్వార్ వాహనం మొదలుకొని గరుడ వాహనం వరకు 9 వాహన సేవలను, పట్టణ వీధుల్లో శోభాయాత్ర కొనసాగినది.గత 15 సంవత్సరాలుగా అనేక కులముల వారి వారి వాహన సేవలను సాగిస్తున్నారు.కార్యక్రమంలో ఈవో కొండారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎరగాని నాగన్న గౌడ్ ,మున్సిపల్ చైర్మన్ గేల్లి అర్చన రవి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు,వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్, పుర ప్రముఖులు నారపరాజు శ్రీనివాసరావు గొట్ట రామయ్య,నర్సింగ్ వెంకటేశ్వర్లు,కోట సూర్య ప్రకాష్ చిట్యాల అమర్నాథరెడ్డి చింతకాయల రాము మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు మున్సిపల్ కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ కుమార్ కస్తాల రవీంద్ర రడపంగు రాము,అర్చకులు ముడుంబై దామోదరాచార్యులు,రాఘవయ్య అయ్యప్ప రాము ప్రజా ప్రతినిధులు పుర ప్రముఖులు మహిళా భక్తులు వేలాదిమంది పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటరీలకు శిక్షణ తరగతులను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 8 ( మన భారత ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్)**
సామాజిక బాధ్యతతో న్యాయ సేవలందించే కర్తవ్య బాధ్యత కొత్తగూడెం లీగల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతనంగా ఏర్పడి జాయిన్ పారా లీగల్ వాలంటరీస్ కు నేషనల్ లీడల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ తరగతులు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పాటిల్ వసంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ, పారా లీగల్ వాలంటరీలు న్యాయ సేవలలో ఒక ముఖ్యమైన భాగస్వామ్యం వహిస్తూ, సామాజిక బాధ్యతను స్వీకరించి నిరక్షరాస్యులు, నిరుపేదలకు న్యాయసేవలను చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. న్యాయానికి దూరమైన గ్రామీణులు, పట్టణ ప్రజానీకం న్యాయంపై చైతన్యాన్ని పొందేలా చైతన్య సదస్సులు నిర్వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పిలుపునిచ్చారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటరీలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీని సత్యనారాయణ, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. పురుషోత్తమరావు, డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పట్టుపల్లి నిరంజన్ రావు, లీగల్ కౌన్సిలర్లు నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ, సిడిపిఓ హరి కుమారి, న్యాయవాదులు మారపాక రమేష్ పాల్గొన్నారు.పారా లీగల్ వాలంటరీలకు ఈ శిక్షణ ద్వారా వారు న్యాయ సూత్రాలను సామాజిక విభాగాలకు చేరవేయాలని తెలిపారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



**-స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి...**

**హానుమకొండ జిల్లా జనవరి 08(మనవార్త ప్రతినిధి కొడిపాక శ్రీకాంత్):** త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ,ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది.మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు.తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా,గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 150 ఎకరాలలో ఇప్పటివరకు 75 ఎకరాలు గుర్తించి సంయుక్త తనిఖీ చేయడం జరిగిందని దీనికి సంబంధించి ఎస్ హెచ్ జి లను గుర్తించామని మిగిలిన 75 ఎకరాలు ఈనెల 22 తారీకు లోపు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎస్సీ ఎస్పీడీసీఎల్ వెంకటరమణ, డిఆర్డిఓ ఎం శ్రీను ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ లపై, డ్రైన్ లపై ఏర్పాటు చేసిన నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించాలి



**-హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్...**

**హుజూర్ నగర్ జనవరి 08 మన వార్త**
హుజూర్ నగర్ పురపాలక సంఘ పరిధిలో మెయిన్ రోడ్డు కి ఇరువైపుల డ్రైన్ల పై, డ్రైన్ మూలమలుపులపై మరియు ఫుట్ పాత్ లపై షాపులు,డబ్బా కొట్లు, కూరగాయల పండ్ల షాపులు మరియు ఇతర వాణిజ్య సముదాయములు ఏర్పాటు చేసుకొవడం వలన డ్రైన్ లోకి వెల్ల వలసిన నీరు వెళ్ళుటకు వీలుగా ఏర్పాటు చేసిన అన్నీ మ్యాన్ హెూల్స్ ముసకపోయి నీరు వెళ్ళక కురిసిన వర్షానికి హుజూర్ నగర్ లో అనేక ప్రాంతములు నీట మునిగి చాలా ఇబ్బందులు పడవలసి వచ్చినది కావున పురపాలక సంఘ పరిధిలో ఉన్న డ్రైన్ల పై మరియు మెయిన్ రోడ్డు కి ఇరువైపుల ఫుట్ పాత్ లపై డబ్బా కొట్లు ఏర్పాటు చేసుకొని ఉన్న వారి యొక్క షాపులను స్వచ్ఛందంగా తొలగించాలని మున్సిపల్ కమిషనర్ బుధవారం ప్రజలకు ప్రకటన ద్వారా తెలియజేశారు అత్యవసర సమయములో పురపాలక సంఘం వారు ఇట్టి షాపులు తొలగించుటలో పురప్రముఖులు డబ్బా కొట్లు ఏర్పాటు చేసుకొని ఉన్న వారు సహకరించి పురపాలక సంఘ అభివృద్ధి కి తోడ్పడగలరని కోరారు.

## శంకరపట్నం మండలానికి సిసి రోడ్ల నిర్మాణానికి రూ.91 లక్షలు మంజూరు



**శంకరపట్నం:-జనవరి08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలలో సి.సి రోడ్ల నిర్మాణానికై ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా రూ.91 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతగా బిజెపి శంకరపట్నం మండల శాఖ అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ రూ.91 లక్షలు మంజూరు చేయించారని అలాగే జిల్లా స్థాయిలో రూ.11 కోట్ల రూపాయలు మంజూరు చేయించారని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకువచ్చి శంకరపట్నం మండలాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కొయ్యడ అశోక్,దాసారపు నరేందర్,ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య, నాయకులు అంతం రాజిరెడ్డి,జంగ జైపాల్, రాసమల్ల శ్రీనివాస్,చెర్ల శ్రీనివాస్,పోతునూరి రాజు, మందాడి జగ్గారెడ్డి,బొజ్జ సాయిప్రకాష్,సుదగోని శ్రీనివాస్,బోడ తిరుపతి రెడ్డి, నూనె కొండల్ రెడ్డి,గూళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.